INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 5.818; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 7, ISSUE 8(2), AUGUST 2018

# మాండలిక భాషపై పత్రికలు - ప్రసార మాధ్యమాల ప్రభావం

**బి బాలయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ
వరంగల్ అర్బన్ జిల్లా, తెలంగాణ

**వ్యాస సంగ్రహం :**

మాండలిక భాష అనేది ఒక ప్రాంత ప్రజల సంస్కృతి, జీవన విధానం, చరిత్ర, భావజాలాలకు ప్రతిబింబంగా నిలిచే భాషా రూపం. ఆధునిక కాలంలో వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్, సినిమా, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు వంటి ప్రసార మాధ్యమాలు సమాచార విస్తరణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఇవి ప్రజల్లో విజ్ఞానం, అవగాహన, సామాజిక చైతన్యం, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నప్పటికీ, ప్రామాణిక భాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్ల మాండలిక భాషల వినియోగం క్రమంగా తగ్గుముఖం పడుతోంది. మరోవైపు ప్రేక్షకులను ఆకర్షించే ఉద్దేశంతో కొన్ని సందర్భాల్లో మాధ్యమాలు మాండలిక పదాలను వినియోగించడం ద్వారా వాటికి గుర్తింపు కూడా కల్పిస్తున్నాయి. ఈ వ్యాసంలో మాండలిక భాష స్వరూపం, పత్రికలు, ప్రసార మాధ్యమాల పాత్ర, వాటి అనుకూల ప్రతికూల ప్రభావాలు, ప్రపంచీకరణ నేపథ్యంలో మాండలిక భాష ఎదుర్కొంటున్న సవాళ్లు, భాషా పరిరక్షణకు అనుసరించాల్సిన చర్యలను విశ్లేషించబడింది.

**కీలక పదాలు** : మాండలిక భాష, ప్రామాణిక భాష, వార్తా పత్రికలు, ప్రసార మాధ్యమాలు, ప్రపంచీకరణ
భాషా పరిరక్షణ, సామాజిక చైతన్యం, సాంస్కృతిక వారసత్వం, సమాచార ప్రసారం.

**ఉపోద్ఘాతము :**

వార్తా పత్రికలు మరియు ప్రసార మాధ్యమాలు పరిమిత ప్రాంతంలో విస్తృత వాడుకలో ఉన్న మాండలిక భాషపై ప్రభావం

చూపిస్తుందనేది వాస్తవం. ప్రాంతీయతత్వం సామాజిక సాంస్కృతిక ఐక్యత మానవత్వం స్నేహతత్వం ఆర్థిక అభివృద్ధి భాషాభివృద్ధి మొదలగు అంశాలపై పత్రికలు ప్రసార మాధ్యమాలు ఎప్పటికప్పుడు అందించే తాజా సమాచారాన్ని స్వీకరించి రాకెట్ వేగంతో ప్రయాణిస్తున్న కాలంతో పోటీపడి మానవుడు పరిపూర్ణాభివృద్ధి సాధిస్తున్నాడు. పరిమిత ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరూ ఇందుకు మినహాయింపు కాదనేది జగద్విధితము. ఈ పోరాటంలో అనేక విజయాలు సాధిస్తున్న ప్రతిసారి ఒక విషయంలో మనము తెలియకుండానే ఓటమిని చవిచూస్తున్నాము. అదే మాండలిక భాష ప్రాబల్య పతనం. మన హక్కు స్వాస్త్యం అయిన మాతృభాషకు విఘాతం కలిగించటంలో పరోక్షంగా భాగస్వామికాక తప్పడం లేదనేది నమ్మలేని చేదు నిజం. మాండలిక భాషపై పత్రికలు ప్రసార మాధ్యమాల ప్రభావంపై సవివరంగా వివరించడానికి ముందు మాండలికము పత్రికలు ప్రసార మాధ్యమాలు అనే అంశాలను క్రింద క్లుప్తంగా వివరించడం జరిగింది.

**మాండలికము** : అర్థవంతమైన ధ్వనుల సముదాయమును భాషగా చెప్పవచ్చును. ఒక ప్రాంతంలో నివసించి అధిక సంఖ్యలో సంభాషించే భాషను ప్రామాణిక భాష అంటారు. ప్రామాణిక భాషకు భిన్నమైనదే మాండలిక భాష. మాండలిక భాషను గుర్తించటానికి అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుంది. దీని వివరణ మనకు ప్రస్తుతం అప్రస్తుతం, కావున మాండలికాన్ని క్రింది విధంగా నిర్వచింపవచ్చును. " ఒక ప్రత్యేక ప్రాంతంలో నివసించే ప్రజానికం విభిన్న పదజాలంతో ప్రామాణిక భాషకు భిన్నంగా వాడుకునే భాషను మాండలికము" అంటారు. దీనినే ఆంగ్లంలో క్రింది విధంగా చెప్పవచ్చును. " A particular form of a language that is pecular to specific region or social group".

**పత్రికలు** : పత్రికలు ప్రజలకు వార్తలనందిస్తాయి. వార్తలను ఆంగ్లంలో NEWS అంటారు. ఆంగ్లంలో దీని అర్థం " NEWS - It means that all the happenings of North, East, West, South. It means total information of all the four sides in universe". ప్రపంచంలో నలిదిక్కుల్లో జరిగిన జరుగుతున్న జరగబోయే విషయాలను, నూతన ఆవిష్కరణలను, రాజకీయ సామాజిక వ్యాపార మార్పులను, ఎప్పటికప్పుడు తాజాగా ప్రజలకు వివరించే రాతపూర్వక సాధనమే

పత్రిక. ఈ పత్రికలు నిబద్ధతతో పనిచేస్తే సామాజిక చైతన్యం అనివార్యమని చెప్పవచ్చును.

**ప్రసార మాధ్యమాలు** : పత్రికలకు పోటీగా శరవేగంతో దూసుకుపోతున్నవి ప్రసారమాధ్యమాలు. రేడియో, టీ.వీ, సినిమాలు, సెల్ఫోన్, కంప్యూటర్ ఇంటర్నెట్ మొదలగు వాటిని ప్రసిద్ధిగాంచిన ప్రసార మాధ్యమాలుగా పేర్కొనవచ్చును. ఇవి విశ్వవ్యాప్త సమాచారాన్ని క్షణాల్లో ప్రజలకు చేరవేసి వారి హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఆయా ప్రసార మాధ్యమాలు వైవిధ్యమైన కార్యక్రమాలను భాషా నైపుణ్యంతో మేళవించి వీక్షకుల సంఖ్యను పెంచుకుంటూ ఆర్థిక అభివృద్ధిని అధికంగా పొందుతున్నాయి.

## మాండలిక భాషపై పత్రికలు ప్రసారమాధ్యమాల ప్రభావం :

పత్రికలు, ప్రసార మాధ్యమాల వినియోగం వలన సమాజానికి అభివృద్ధి దృష్ట్యా అనుకూల ప్రభావం, మాండలిక భాషపై ప్రతికూల ప్రభావాలను చూడవచ్చును. పత్రికలు ప్రసార మాధ్యమాలు సమాజంలో జరిగే సంఘటనలను ప్రామాణిక భాష మాధ్యమంగా వ్యాపారములో ముందుకు దూసుకెళ్తూ, సమాంతరంగా సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక విద్య మొదలగు రంగాలలో ప్రజలలో అవగాహన చైతన్యం తేవటాన్ని అనుకూల ప్రభావముగా చెప్పవచ్చును.

ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, భాషాభిమానులు తమ ప్రాచీన సంస్కృతిని కళలను, ఆచార వ్యవహారాలను, భాషను సజీవంగా ఉంచి ముందు తరాలకు అందించాలని చేస్తున్న ప్రయత్నాలకు ప్రైవేటు మాధ్యమాలు చిల్లులు పొడుస్తున్నాయి. ప్రామాణికతకు పరదేశి భాషలకు, పాశ్చాత్య సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ విష సంస్కృతిని ప్రచారం చేయడంలో విజయపథంలో దూసుకెళ్తున్నాయి. పాత సిద్ధాంతాలను పట్టుకొని ఉంటే ప్రస్తుత వాస్తవ ప్రపంచంలో పోటీ పడలేమని సామాన్య ప్రజలు, కార్పొరేట్ దిగ్గజాలు సమాజంలో శరవేగంగా దూసుకు వస్తున్న సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణలకు దాసోహమనక తప్పడం లేదు. ఈ మార్పులు మాండలిక భాషకు యమపాషాలుగా నిలుస్తున్నాయి.

వార్తా పత్రికలు, ప్రసార మాధ్యమాలు నిజంగా 100% ప్రామాణిక భాషను వాడుకుంటున్నాయా అనే ప్రశ్న వేసుకుంటే వీటిపై కొద్దిపాటి అవగాహన ఉన్నవారు సహితం "No" అనడానికి ఏమాత్రం వెనుకాడరు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వ్యాపారం చేస్తున్న మీడియా నీతి, న్యాయం, సిద్ధాంతం అని మడిగట్టుకు కూర్చుంటే అదే మొత్తంలో నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి తమ పత్రికల అమ్మకాల ఆదిత్యక కోసం పత్రికాధిపతులు, రేటింగ్స్ పెంచుకోవడానికి టీ.వీ చానల్స్ అధినేతలు సంచలన వార్తల కోసం ఎంత వేట కొనసాగిస్తారో , దొరికిన సమాచారాన్ని శ్రోతల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయే భాషలో ముద్రించడానికి ప్రసారం చేయడానికి అంతే ప్రయత్నిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు పనిగట్టుకుని ప్రయత్నించినా సాధ్యం కానీ ప్రాచీన సంస్కృతి, భాష , ఆచార వ్యవహారాల పరిరక్షణ నిర్వహణ, వ్యాపార ధోరణిలో నడిచే పత్రికలు మాధ్యమాలు సాధిస్తాయి అనుకోవడం అత్యాశే అవుతుంది.

ప్రామాణిక భాష ప్రతిసారి ప్రామాణిక భాషగా ఉండకపోవచ్చును. కొన్ని పరిస్థితుల్లో అది దాని ప్రామాణికతను కోల్పోయి మాండలిక భాషగా మారే అవకాశం ఉంది. అధిక సంఖ్యాకులు ఆంధ్రదేశంలో వాడే అచ్చ తెలుగు రాయలసీమ, తెలంగాణ భాషలతో పోలిస్తే ప్రామాణిక భాష, ప్రపంచ స్థాయిలో ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే ఆంగ్ల భాషతో పోలిస్తే మాండలిక భాష, తెలుగు భాష పై ఆంగ్ల భాషా ప్రభావాన్ని ఇప్పుడు పరిశీలించుదాము.

పత్రికలలో ప్రామాణిక భాష, మాండలిక భాష పూర్తి స్థాయిలో లేదని 19-2- 2013 రోజుకు సంబంధించిన ఈనాడు, సాక్షి, నమస్తే తెలంగాణ పత్రికలను పరిశీలిస్తే అవగతం అవుతుంది.

### 1 . ఈనాడు పత్రికలోని శీర్షికలు :

కాంగ్రెస్ కె జై - స్థానికానికి **సై**
పలు జిల్లాల్లో **క్రాస్ ఓటింగ్**
కర్ణాటకలో ఐదు కేసులు నమోదు చేసిన **సి.బి.ఐ**
మెదడు మథనం

### 2 . సాక్షి పత్రికలోని ముఖ్యాంశాలు :

" స్థానిక "డంకా, పంచాయతీరాజ్ ఎన్నికలకు **ఓ.కే**

**ఫస్ట్** "పంచాయతీ"
తక్షణం **నోటిఫికేషన్** విడుదల చేయాలి : యనమల
**రెఫరెండం**గా భావిస్తాం : టి రాజయ్య
**బీ.సీ** లకు 34 % **కోటా** శాశ్వతం చేయాలి : కృష్ణయ్య

## 3 . నమస్తే తెలంగాణ పత్రికలోని ముఖ్యంశాలు :

ఇక స్థానిక సమరం - సుప్రీం పచ్చ జెండా.. 60 % **రిజర్వేషన్లకు ఓకే**

వలసదారులకు ఒబామా **షాక్**
**బ్రెయిన్ మ్యాపింగ్** యత్నాల్లో అమెరికా
అకాల వర్షాల మృతుల కుటుంబాలకు రూ: 2 లక్షల **ఎక్స్ గ్రేషియా**
**ఓట్లు, సీట్లు** అవసరమే
అఫ్జల్ మృతదేహం అప్పగింతకు సర్కారు **నో**
వీరప్పన్ అనుచరుల ఉరిపై సుప్రీం **స్టే**
నషీద్ పై మళ్ళీ **అరెస్టు వారెంట్**

పైన పేర్కొన్న "హెడ్లైన్స్" మొదటి మూడు పేజీలలో నుంచి సేకరించినవి. వీటిని గమనిస్తే పత్రికలు తాము చెప్పదలుచుకున్న సమాచారాన్ని పాఠకులకు సులభంగా అర్థమయ్యేందుకు పరభాష పదాలను, అందునా ఆంగ్ల భాషా పదాలను విస్తృతంగా వాడడం జరిగింది. భావ ప్రకటనకు బాగా ఉపయోగపడుతున్నాయి కాబట్టి వాటిని విరివిగా వాడడం జరిగింది. అంటే మన మండలిక భాష ప్రామాణిక భాషా పదాలు మెప్పించలేని భావాన్ని పరభాష పదాలు మెప్పిస్తున్నాయి. ఇది మన మాండలిక భాష అభివృద్ధికి చిహ్నమా? విఘాతమా?సమాధానము చిన్నపిల్లల్ని అడిగితే చెబుతారు.

ప్రసార మాధ్యమాలదీ వార్తాపత్రికల పరిస్థితే, ఎందుకంటే వార్తాపత్రికలు రాతలో చూపించిన నైపుణ్యం ప్రసారమాధ్యమాలు వాగ్దాటితో వినిపిస్తాయి. రాసింది చదివినా, చెప్పింది విన్నా సారాంశంలో మార్పు లేదు. మన మాండలిక భాషకు కలిగే హానిలో

మార్పు రాదు. సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ దీనికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చును.

**ముగింపు :**

మాండలికాన్ని ప్రామాణికతను కాపాడే ప్రయత్నం పత్రికలు ప్రసార మాధ్యమాలు పూర్తిగా గాలికి వదిలేసాయని చెప్పటం కూడా భావ్యం కాదు. "ఈనాడు" పత్రికలో ఉన్న ప్రామాణికత, పరభాషా పదాలు మితంగా వాడటం, మిగతా రెండు పత్రికల్లో చూడలేం. అందుకు కారణం అనుభవ రాహిత్యమే అని నా నమ్మకము. కారణాలేవైతేనేం మారుమూల పల్లె ప్రాంతంలోని నిరక్షరాశులు సహితం తమ దైనందిన వ్యవహారములో 50% పరభాష పదాలను వాడుతున్నారంటే అతిశయోక్తి కాదు. పత్రిక భాష, టీవీ చానల్స లో వచ్చే సంభాషణలు వీరికి స్పష్టంగా 100% అర్థమవుతున్నాయి అంటే నమ్మి తీరాల్సిందే. ఇదే పరిస్థితి కొనసాగితే మన మాండాలికాలలోని యాస పదజాలం వ్యాకరణం భవిష్యత్తులో అంతరించిపోయే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

అగ్ర భాష ఆంగ్ల భాషను ప్రజలు ఆదరిస్తున్న విధానాన్ని, ఆంగ్లం రాని వారి అధోగతి, వచ్చిన వారి పురోగతిని, తల్లిదండ్రులు తమ పిల్లలకు "అమ్మ"కు బదులు "మమ్మీ" అని నేర్పిస్తున్న పాశ్చాత్య సంస్కృతిని భాషా పండితులు, విద్యావేత్తలు సామాజికవేత్తలు అచేతనులై చూస్తున్నారు. కొందరు మేధావులు మార్పు మంచిదే కదా అని ప్రోత్సహిస్తున్నారు. పై విధంగా మాండలిక భాషపై పత్రికలు ప్రసార మాధ్యమాల ప్రభావాన్ని నాదైన శైలిలో వివరించాను. ఈ విషయంపై అనేక అంశాల్లో పరిశోధన జరగాలని సూచిస్తున్నాను. "నలుగురు నడిచిందే బాట పలువురాడింది మాట అంటే ఇదేనేమో".

**ఉపయుక్త గ్రంధ/ పత్రిక సూచి :**

1. కృష్ణమూర్తి, భ :1996. తెలుగు భాషా చరిత్ర : హైదరాబాద్, తెలుగు విశ్వవిద్యాలయం.
2. రాధాకృష్ణ, బూదరాజు (సం) 1977. తెలుగు మాండలికాలు వరంగల్లు జిల్లా: హైదరాబాదు: తెలుగు అకాడమీ.
3. Krishnamurti, Bhadriraju: 1961. Telugu Verbal Bases. Berkeley: University of California press.
4. " ఈనాడు " దినపత్రిక : తేదీ 19-2-2013.

5. "నమస్తే తెలంగాణ " దినపత్రిక : తేదీ 19-2-2013.
6. ." సాక్షి " దినపత్రిక : తేదీ 19-2-2013.